



# ఎర

ఎమ్. సోమశేఖరాచార్యులు

"ఏంవోయ్ రామం, ఎన్నాళ్ళు ఇలా ఏ పనీ లేకుండా తిరుగుతావు? నువ్వు డిగ్రీ పూర్తి చేసావుకదా! ట్యూషన్స్ చెప్పుకోరాదూ?" అన్నారు పరంధామయ్య మేష్టారు ఓసారి మార్కెట్‌లో నాకు కనబడి.

"మేష్టారూ, నాకు కూడా ట్యూషన్ చెప్పాలనే వుంది. కానీ నా దగ్గరకు ఎవ్వరూ రావటంలేదు. ఏం చేయమంటారు?"

"ఎక్కడైనా పిల్లలు నీ దగ్గరకు వస్తారటయ్యా? నువ్వే వాళ్ళిళ్ళకు వెళ్ళి చెబుతుండాలి."

"ఎవరింటికి వెళ్ళి చెప్పమంటారండీ? ముందు పిల్లలు కుదరాలిగా" అసహనంగా అన్నాను.

"మా వీధిలో ఎలిమెంటరీ స్కూల్ పిల్లలు చాలామంది వున్నారు. రేపు మా యింటికి రా. నీకు పిల్లలను అప్పచెబుతాను" అని వెళ్ళిపోయారు మేష్టారు.

మర్నాడు సాయంత్రం నేను మేష్టారింటికి వెళ్ళాను. నేను వెళ్ళేసరికి మేష్టారు కొంతమంది పిల్లలను అరుగుమీద కూర్చోబెట్టి ట్యూషన్ చెబుతున్నారు.

మేష్టారు నన్ను చూసి "రామం, రా కూర్చో" తన ప్రక్కనున్న మరో కుర్చీ చూపించారు.

నేను మరేమీ మాట్లాడకుండా కుర్చీలో కూర్చున్నాను.

మేష్టారు పిల్లలతో "ఈరోజు నుండి ఈ రామం మేష్టారే మీకు ప్రైవేట్ చెబుతారు" అని నావైపు తిరిగి "ఇక ఈ పిల్లలకు ప్రైవేట్ చెప్పే బాధ్యత నీదే" అంటూ లేచి లోనికి వెళ్ళిపోయారు.

నేను గంటసేపు పిల్లలకు ప్రైవేట్ చెప్పి పంపించేసాను.

మేష్టారు నా దగ్గరకొచ్చి "నేను నీ కిచ్చిన మాట నిలబెట్టుకున్నాను" అన్నారు.

"మేష్టారూ, ఇన్నాళ్ళుగా మీరు ఈ పిల్లలకు చెబుతున్నారు. నేను వీళ్ళకు ట్యూషన్స్ చెబితే మీ రాబడి తగ్గిపోతుందికదా?" సందేహాన్ని వెలిబుచ్చాను.

మేష్టారు నవ్వి "నా కొచ్చే జీతం నా ఇంటి అవసరాలకు సరిపోతుంది. నిజం చెప్పాలంటే నాకు ప్రైవేట్లు చెప్పాల్సిన అవసరం లేదు. ఈ పిల్లల తల్లిదండ్రులు తమ పిల్లలకు ప్రైవేట్ చెప్పమని పోరు పెట్టేయడంతో ఇన్నాళ్ళూ చెప్పక తప్పలేదు. నువ్వు బాగా చెప్పిననాడు ఈ పిల్లలు మరో మేష్టరు దగ్గరకు వెళ్ళరు. అంతా నీ చేతుల్లోనే వుంది" అన్నారు.

నాకు టీచింగ్ కెపాసిటీ వుండటంవల్ల స్టూడెంట్స్‌ని ఎట్రాక్ట్ చేసుకోగలిగాను. మరికొంతమంది విద్యార్థులు చేరారు. నెలకు మూడు వందల రూపాయిలు సంపాదిస్తున్నానంటే అది అంతా మేష్టారి చేతి చలవేనని ఘంటాపథంగా చెప్తాను.

నేను ప్రైవేట్లు చెబుతున్నట్లుగా ప్రకాశానికి తెలిసింది. అతను ఓరోజు మార్కెట్‌లో కనబడి "రామం, నువ్వు ప్రైవేట్లు చెబుతున్నావటకదా? మా అబ్బాయి ఇంగ్లీషులోనూ, లెక్కల్లోనూ వెరీ పూర్. వాడికి కాస్త ప్రైవేట్ చెబుదూ, ఫీజు విషయమంటావా అందరూ ఎంతిస్తున్నారో నేను కూడా అంతే ఇస్తాను" అన్నాడు.

"అబ్బే! ఫీజు విషయానికేముంది లెండి. రేపట్నించి వస్తాను."

నా మాటలకు ప్రకాశం ఎంతగానో సంతోషించి "మా ఇల్లు నీకు తెలియదుగా, అందుకే నువ్వు రేపు సాయంత్రం ఆఫీసుకివస్తే నిన్ను మా ఇంటికి తీసుకు వెళ్తాను" అన్నాడు.

"సర్లెండి, రేపు సాయంత్రం మీ ఆఫీసుకి వస్తాను."

"రావటం మర్చిపోకుసుమా" అని వెళ్ళిపోయాడు.

మర్నాడు సాయంత్రం తాలూకా ఆఫీసుకి బయలుదేరాను ఇక్కడ మీకు ప్రకాశం గురించి చెప్పాల్సివుంది. నా ఫ్రెండ్ తాలూకా ఆఫీసులో క్లర్క్‌గా పని చేసేవాడు. ప్రకాశం కూడా ఆ ఆఫీసులోనే పని చేస్తున్నాడు. మా వాడి సీటు ప్రక్కనే ప్రకాశం సీటు! నేనొకసారి నా ఫ్రెండ్ దగ్గరకు వెళ్తే వాడు నాకు ప్రకాశాన్ని పరిచయం చేసాడు. అప్పట్నించి నేను ఎక్కడైనా కనబడితే పలుకరిస్తుంటాడు. నా ఫ్రెండ్‌కి శ్రీకాకుళం ట్రాన్స్‌ఫర్ కావటంతో నాకు తాలూకా ఆఫీసుకి వెళ్ళే పని లేకపోయింది. మళ్ళీ ఇప్పుడే తాలూకా ఆఫీసుకి వెళ్ళటం.

నేను వెళ్ళేసరికి ప్రకాశం ఏవో ఫైల్స్ చూస్తున్నాడు.

నన్ను చూసి "వచ్చేవా? అలా కూర్చో" ఎదురుగా వున్న కుర్చీ చూపించి ఫైల్ పూర్తి చేసి మూసేసి "పద వెళ్దాం" అంటూ బయటకు నడిచాడు.

నేను ప్రకాశంని అనుసరించాను.

ప్రకాశం ఇంటికి చేరేసరికి ఏడయ్యింది.

ప్రకాశం వాళ్ళబ్బాయిని నాకు పరిచయం చేసాడు. రేపట్నించి వస్తాను అని చెప్పి వచ్చేశాను.

ప్రకాశం చెప్పినట్లుగానే రమేష్ పదవతరగతి లోనికి వచ్చినాసరే ఇంగ్లీషులోనూ, లెక్కల్లోనూ వెరీ పూర్. తెలిసినవాళ్ళు కానీయండి, తెలియనివాళ్ళు

కానీయండి ఎవరినైనా ముందుగా ఎడ్వాన్స్ అడగటం నాకు అలవాటు.

ప్రకాశాన్ని కూడా ఎడ్వాన్స్ అడిగాను. ప్రకాశం రేపిస్తాను ఎల్లుండిస్తాను అంటూ దాటవేస్తుంటంతో ఓరోజు గట్టిగా అడిగేసరికి ఎడ్వాన్స్ డబ్బు ఇచ్చాడు.

రమేష్‌కి ప్రైవేట్ చెబుతుండి రెండు నెలలైంది.

ఓరోజున ప్రకాశం "రామం, మా ఆఫీసులో అటెండర్ పోస్టు ఖాళీగా వుంది. నా పలుకుబడితో ఆ పోస్టు నీకు వచ్చేట్టు చేస్తాను. కాని నీకు ఆ పోస్టు చేయటానికి ఇష్టముందా? అదీగాక నువ్వు డిగ్రీ పూర్తి చేసావుకదా?" అన్నాడు.

"నేను గ్రాడ్యుయేట్‌నని మీరు సందేహిస్తున్నట్టుంది. అటెండర్‌గా పని చేయడానికి నాకేమీ అభ్యంతరం లేదు."

"అటెండర్ పోస్టు నీకు రావాలంటే కనీసం మూడు వేలన్నా ఖర్చవుతుంది. కానీ నేను ఒక్క పైసా కూడా నీ దగ్గరనుండి తీసుకోను. ఆ పోస్టు నీకు రావటానికి నా శాయశక్తులా ప్రయత్నిస్తాను" అన్నాడు.

ప్రకాశం మాటలకు నేనెంతగానో సంతోషించాను.

అప్పట్నించి ట్యూషన్ ఫీజు ఇచ్చినా వద్దని వారించి రమేష్‌కి ఫ్రీగా చెప్తుండేవాడ్ని. ఎప్పుడు నా ఉద్యోగం గురించి అడిగినా ప్రకాశం 'ట్రై చేస్తున్నానుకదా' అనేవాడు.



ఇటీవల ఢిల్లీ విజ్ఞాన భవన్‌లో ఆంధ్రకేసరి టి. ప్రకాశం అభివృద్ధి అధ్యయన సంస్థ (హైదరాబాద్) ఆధ్వర్యంలో ఏర్పాటైన టంగుటూరి ప్రకాశం గారి 116 వ జన్మదినోత్సవాన్ని ప్రారంభిస్తున్న ప్రధానమంత్రి శ్రీ రాజీవ్‌గాంధీ

చివరిగా ఓసారి రామం "నేను ఎంతగానో ప్రయత్నించాను. కానీ లాభం లేకపోయింది. అటెండర్ పోస్టు నీ కిప్పించలేకపోయాను" చావు కబురు చల్లగా చెప్పాడు.

"నా రాత అలా వుంది. మీ ప్రయత్నాలు మీరు చేసారుకదా" అన్నానే కానీ నా మనసు బాగోక రమేష్‌కి ప్రైవేట్ చెప్పకుండా తిరిగొచ్చేశాను.

ఆ విషయం అంతటితో మర్చిపోయి ఎప్పటిలా రమేష్‌కి ప్రైవేట్ చెబుతూనే వున్నాను.

పూర్ అనుకున్న రమేష్ టెన్త్ క్లాస్ ఫస్ట్ క్లాస్‌లో ప్యాసయ్యాడు.

అభినందించటానికి వాళ్ళింటికి వెళ్ళిన నాకు లోపలి మాటలు వినిపించడంతో గుమ్మం బయటే ఆగి ఆ మాటలు ఆలకించాను.

ప్రకాశం "రమేష్! ఆ రామంగాడికి ఉద్యోగం అనే ఎర చూపించి ఫ్రీగా నీకు ట్యూషన్ చెప్పించాను. దేనికైనా తెలివుండాలిరా. మొత్తానికి నువ్వు టెన్త్ ఫస్ట్ క్లాస్‌లో ప్యాసయ్యావు. అంతేచాలు" అంటున్నాడు.

ఓ నిరుద్యోగికి ఉద్యోగం ఆశ చూపించి పనులు చేసుకునే ప్రకాశంలాంటి నికృష్టులు కూడా వుంటారని నాకు అప్పుడే తెలిసింది.

పరంధామయ్యగారివంటి మంచి వ్యక్తులు నూటికి ఒక్కరుంటే, ప్రకాశంవంటి వ్యక్తులే ప్రస్తుత సమాజంలో అధిక సంఖ్యలో వున్నారు అనుకుని రివ్వున వెనుదిరిగాను. □

# న్యూఢిల్లీ లేఖ

( 4 వ పేజీ తరువాయి)

మయ్యాయి. అర్హత కలిగినటువంటి కంపెనీల జాబితాలు ఒకసారికీ మరొక సారికీ మారిపోయాయి. కాని ఒక్కసారి కూడా బోఫోర్స్ పేరు ఆ జాబితాలలో మొదటిదిగా లేదు. 1985 సెప్టెంబర్ 13న రక్షణ మంత్రిత్వ శాఖను నిర్వహిస్తున్న రాజీవ్‌గాంధీ అప్పటి ప్రధాన సైనికాధికారి జనరల్ వైద్యకు ఒక లేఖ వ్రాస్తూ బ్రిటిష్ శతఘ్నికీ, జాబితాలో ఉన్న ఫ్రెంచి, స్వీడిష్ శతఘ్నులకు గల తారతమ్య విశ్లేషణను అందజేయమని కోరారు. మరుసటి రోజు, అంటే ఇరవై నాలుగు గంటల లోపే ఫ్రెంచి, స్వీడిష్ శతఘ్నులను ఎందువల్ల జాబితాలో ఉంచారో, బ్రిటిష్ శతఘ్నిని ఎందువల్ల తొలగించారో వివరిస్తూ జనరల్ వైద్య సమాధానం వ్రాశారు. ఈ లేఖలోనే బోఫోర్స్ శతఘ్ని కన్నా ఫ్రెంచి శతఘ్ని శ్రేష్ఠమైనదని జనరల్ వైద్య వ్రాశారు.

1985 సెప్టెంబర్ తర్వాత దాదాపు ఐదు నెలల పాటు చెప్పుకోదగిన మౌనం కొనసాగిందని స్టేట్స్‌మన్ బృందం చెపుతున్నది. ఫిబ్రవరి 1న జనరల్ సుందర్‌జీ ప్రధాన సైనికాధికారిగా నియమితులయ్యారు. పదహారు రోజుల తర్వాత, అంటే 1986 ఫిబ్రవరి 17న, ప్రయోగాల ద్వారానో, అంచనాల ద్వారానో కొత్త వాస్తవాలేవీ సమకూరకుండానే, ఉపప్రధాన సైనికాధికారి అయిన లెఫ్టినెంట్ జనరల్ సోమన్న రక్షణ శాఖ కార్యదర్శికి ఒక లేఖ వ్రాస్తూ, బోఫోర్స్ శతఘ్ని దాని 'కాల్పుల విస్ఫోటక శక్తి' వల్ల ఫ్రెంచి శతఘ్ని కన్నా ఉత్తమమైనదని అన్నారు. 1986 మార్చి 24న, అంటే సోమన్న ఉత్తరం అందిన తర్వాత ఐదు వారాలకు ఈ శతఘ్నులను కొనేందుకు దాదాపు 1700 కోట్ల రూపాయల ఒప్పందంపై బోఫోర్స్‌తో కలిసి భారత ప్రభుత్వం సంతకం చేసింది.

ఈ వ్యవహారంలో ఎన్నో ప్రశ్నలున్నాయి. వాటిలో ఏ ఒక్కటి కూడా ఢిల్లీలోని బిగ్‌బాస్‌కు గాని, మరెక్కడయినా ఉన్నటువంటి సంబంధిత చిన్న బాసులకు గాని సహించదగిన ప్రశ్నలు కావు. 1985 సెప్టెంబర్‌కు, 1986 ఫిబ్రవరికి మధ్య ఏ కొత్త ప్రయోగాలు గాని జరిగినట్టు ఫైళ్ళలో దాఖలాలేని స్థితిలో, ఫ్రెంచి శతఘ్ని కన్నా బోఫోర్స్ శతఘ్ని మంచిదని ప్రధాన సైనికాధికారి పదవి స్వీకరించిన రెండు వారాల లోపే జనరల్ సుందర్‌జీ హఠాత్తుగా నిర్ణయం ఎందుకు తీసుకున్నారు? ఆసమయంలో బోఫోర్స్‌కు చెందినటువంటి వ్యక్తులు ఇక్కడికి వచ్చారా? వస్తే వారు ఎవరిని కలుసుకున్నారు? బోఫోర్స్ శతఘ్నిని ఆమోదించడానికి జనరల్ సుందర్‌జీపై వత్తిడి వచ్చిందా? అయితే, ఆయన ఏ వత్తిడికి లొంగిపోయారు? ఏదో ప్రతిఫలం అందుతున్నదని జనరల్ సుందర్‌జీ ఒక తక్కువ నాణ్యమైన శతఘ్నిని ఆమోదించారా? జనరల్ సుందర్‌జీ గౌరవనీయమైన వ్యక్తి. కాని ఈ ప్రత్యేక ఉదంతంలో, బిగ్‌బాస్ లాగనే ఆయన కూడా తన స్వచ్ఛతను రుజువు చేసుకోవలసి ఉన్నది. తన చరిత్రకు మచ్చ తెచ్చుకునే పనేదీ ఆయన చెయ్యలేదని మనను ఒప్పించవలసి ఉన్నది. □

శుభోదయాన లేచి, అద్దంలో చూసుకుని, తల దువ్వుకుని, టెలిఫోన్ ఎత్తి, ఒక శతఘ్ని కావాలని కోరలేరు. ఆ శతఘ్నులను సరఫరా చేసే వ్యక్తి మీ కుటుంబ మిత్రుడైనందు వల్లనో, మీ బావమరది ఆయన వ్యాపార భాగస్వామిఅయి, ఆయనకు ఆయుధాలు సరఫరా చేస్తున్నందు వల్లనో, ఆ దేశపు ప్రధానమంత్రిని చాలా సులభమైన ఇందిరాగాంధీ ప్రైజ్ ఇస్తామనే ఆశతో బుట్టలో పడేయగలిగినందువల్లనో మీరిట్లా చేయడం సాధ్యం కాదు. ఏమి చెప్పినా, భారతదేశం ముగాబే గారి జింబాబ్వే లాగా బనానా రిపబ్లిక్ కాదు. మీరు చివరికి ఒక సూది కొనదలచుకున్నా పద్ధతి ప్రకారం పోవలసిందే. ఒక బోఫోర్స్ శతఘ్ని అంటే సూదికంటే చాలా ఎక్కువ. సరే, అని అనడం కంటే ముందు మీరు మీ కాగితాలన్నీ సిద్ధం చేసుకోవాలి.

ఈ పద్ధతి మొదలైన 1981 కి, ఒప్పందం కుదిరిన 1986కు మధ్య సైనికాధికారులు మొత్తంగా స్వీడిష్ శతఘ్నిని వ్యతిరేకించారు. స్టేట్స్‌మన్ పత్రిక వారి ఇన్‌సైట్ బృందం ప్రకారం నిజానికి 1986 ఫిబ్రవరి దాకా, అంటే ఒప్పందం కుదరడానికి ఒక నెల ముందు దాకా ఈ వ్యతిరేకత కొనసాగిందట. ఈ మధ్యకాలంలో అభిప్రాయాలు అటూ ఇటూ మారి ఉండవచ్చుగాని, బోఫోర్స్ శతఘ్ని ఆమోదాన్ని పొందలేదనేది మాత్రం వాస్తవం. జనరల్ వైద్య నుంచి అప్పుడు ఉప ప్రధాన సైనికాధికారిగా ఉన్న జనరల్ సుందర్‌జీ వరకూ దానితో సంబంధం ఉన్న ప్రతి ఒక్కరూ ఆ శతఘ్నిని తిరస్కరించారు. ఒకదాని తర్వాత ఒకటిగా ఎన్నో కమిటీలు నియామకమయ్యాయి.